## వైఎస్ఆర్ సీపీకి లబ్ధిదారులే స్టార్ క్యాంపెనర్లు

### వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 16 – వైయస్ ఆర్ పార్టీ కి లబ్ధిదారులే స్టార్ క్యాంపెనర్లు అని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు ఫరూక్ నగర్ఎనిమిదవ వార్డు ఉప్పరి పేట తోట లైన్ లలో కౌన్సిలర్స్ కలాం భాష ,తౌహీద్ , ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ రాకేష్ రెడ్డి, ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలకు చేసిన మంచిని ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన పేదలందరికీ అందించిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు.

## అమృత పథకం పనులు పరిశీలన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 16-వెలుగోడు రిజర్వాయర్ వద్ద అమృత పథకం కింద జరుగుతున్న పనులను మంగళవారం ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈ శ్రీనివాసులు రెడ్డి తో కలసి కమిషనర్ నిరంజన్ రెడ్డి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మంచినీటి సమ స్యను తీర్చాలన్న ఉద్దేశంతో 2017లో అమృత్ పథకాన్ని ప్రారంభించారని రూ.158 కోట్లతో చేపట్టే ఈ పథకం పూర్తయితే నీటి కష్టాలు ఉండవని అన్నారు. పట్టణంలో 3 లక్షల జనాభా ఉందని .31,800 కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు . పనులను తొందరగా పూర్తి చేయాలని గుత్తేదారుని హెచ్చరించారు.

## పట్టణంలో వివిధ పనుల పరిశీలన



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 16- నంద్యాల పట్టణం లో మంగళవారం నాడు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. మున్సిపల్ ఇంజనీర్ రమణ మూర్తి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తో కలసి శ్రీనివాస్ సెంటర్ నందు నిర్మిస్తున్న రోడ్డు, డ్రెయిన్స్ మరియు మ్యాన్ హోల్ పనులను పరిశీలించారు. కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ లో చెత్త చెదారం వేయడం వల్ల మురికి కాలువలు నిండి పోతున్నాయని ఆయన అన్నారు. డ్రైనేజీలో చెత్త వేసిన వారికి మున్సిపాలిటీ రూల్ ప్రకారం రుసుము వసూలు చేస్తామని హెచ్చరించారు.

## పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొనవలెను...

### – మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి సందేశం...

ఎమ్మిగనూరు ఏప్రిల్ 16 విభారె న్యూస్..మంగళవారం రోజు టి.బి.పి. ఎల్.ఎల్.సి కెనాల్ ను సందర్శించి మే రెండవ వారము వరకు మాత్రమే నీటి నిల్వలు ఉన్నందున, నీటి కొరకు ముందస్తు చర్యల నిమిత్తము మునిసిపల్ కమీషనర్ ఎన్ గంగిరెడ్డి, పులికనున రిజర్వాయర్ ఇంజనీర్లు ఎల్.ఎల్.సి ఇరిగేషన్ అథారిటీ అధికారులు సంయుక్తంగా పులికనుమ రిజర్వాయర్ సందర్శించడం జరిగింది. నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరడమైనది.కార్యక్రమంలో,డి.ఈ.ఈ.మనోహర్ రెడ్డి,ఎ.ఈ.శరత్ చంద్ర పాల్గొన్నారు.



# ఈనెల 18వ తేదీ నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 16 – నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల సంసిద్ధత పై విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ అఫిడవిట్ 26 ఎ లో వున్న వర్తించే, వర్తించని కాలమ్ లలో వివరాలన్నింటిని తప్పక పూరించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకురావాలని, అన్ని రకాల డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటే నామినేషన్లను యాక్సెప్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సెలవు దినాలలో నామినేషన్ స్వీకరించబడదన్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో గరిష్టంగా 3 వాహనాలు అనుమతించబడతాయని, 5 మంది వ్యక్తులు (అభ్యర్థితో సహా) ఆర్ఓ ఆఫీస్‌లోకి అనుమతి ఇస్తామన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గం కోసం ఫారం–2ఏ, అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఫారం–2బి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసామన్నారు. నామినేషన్ వేసే ముందు రోజు నుండే అభ్యర్థి ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ ఖాతాను ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. ఆ అకౌంట్ నుండే బ్యాంకు లావాదేవీలు జరపాలన్నారు. అలాగే ఎక్స్పెండిచర్ రిజిస్టర్ ఇవ్వడంతో పాటు ఎలక్షన్ లా, ప్రింటింగ్ లా తదితర వివరాలన్నింటినీ తెలియజేస్తామని ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించకుండా అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు

# వైసీపీ కండువాను కప్పుకున్న టిడిపి, బిజెపి కార్యకర్తలు...






ఎమ్మిగనూరు ఏప్రిల్ 16 విభారె న్యూస్..మంగళవారం రోజు ఎమ్మిగనూరు పట్టణంలోని వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం శిల్పా ఎస్టేట్ నందు వైస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక సమక్షంలో నందవరం మండలంలోని మిట్టసోమపురం గ్రామానికి చెందిన టీడీపీ,బీజేపీ నుండి స్వామిదాసు,పెద్దలింగన్న,లాజర్,యెహోను, ఆదాము, లింగమూర్తి, పక్కిరప్ప, మెసేక్, పౌలయ్య, మత్తయ్య, దావీదు, సుదర్శనం, రత్నమయ్యా ,మోజ ేష్,జాను, విజయ్, రాజు, చాకలి శ్రీనివాసులు,దేశాము, అబ్లీషేమ్,పేతురు, ఏపాన్, బోయ ఉరుకుంద వీరితో పాటు20కుటుంబాలు వైస్సార్సీపి లోకి చేరారు వీరిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన శ్రీమతి బుట్టా రేణుక, బుట్టా ప్రతుల్.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్,మిట్టసోమపురం సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ వెంకటేష్, చిన్న రాముడు, చిన్న లింగన్న,బోయ సీను,నరసింహులు,రా మంజీయులు, టి.పి. బొజ్జన్న,గట్టు రామాంజనే యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి కి బ్రాండ్ అంబాసిడర్ గా శిల్పా

### నాగినిరవిసింగారెడ్డి రెడ్డి కౌన్సిలర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 16 – నంద్యాల అభివృద్ధికి శిల్పా బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని ఎమ్మెల్యే సతిమణి కౌన్సిలర్ నాగినిరవిసింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నాగిని రవిసింగారెడ్డి చేపడుతున్న ఎన్నికల ప్రచారం జోరందుకున్నది, అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ మహిళలు హారతులనిచ్చారు. పట్టణంలోని 41వ వార్డు 31 వార్డులో వార్డు కౌన్సిలర్స్ వున్నా రాజేశ్వరి,శేగి రెడ్డి అనురాధ మరియు నంద్యాల పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ పున్నా శేషయ్య భాస్కర్ రెడ్డి ఆద్వర్యంలో నాగిని రవిసింగారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గత 5 సంవత్సరాల్లో రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే నంద్యాల నియోజకవర్గలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి చేసిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం ఎన్నడూ చేయని విధంగా అనేక విప్లవాత్మక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలిచిందన్నారు. ప్రధానంగా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ, నవరత్నాల పథకాలు, ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా పాటించిన నాయకుడు జగనన్న మాత్రమేనని తెలిపారు. నంద్యాలలో జగనన్న బాటలో వారి నాయకత్వంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి నంద్యాల అభివృద్ధికి కృషిచేసి నంద్యాల జిల్లాగా, మెడికల్ కళాశాల, ఐటీఐ కళాశాల, మహిళా కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, ఉర్దూ కళాశాల భవన సముదాయం, అమృత్ పథకం, పార్కు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్లు, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ ఆధునీకరణ, ఆధునాతన వసతులు, నాడు నేడు పాఠశాలల అభివృద్ధి ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజలు అన్ని మౌలిక సదుపాయాల కల్పన అందించారన్నారు. అదే విధంగా స్వంతగా శిల్పా సేవాసమితి ద్వారా పేద ప్రజల ఆర్థిక స్వావలంభనలకు బాటలు వేశామని తెలిపారు. ఇంత మంచి చేసిన నాయకుడు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని, అలాగే ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని నంద్యాల జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ సూర్య దేవాలయంలో సీతారాముల కళ్యాణం చూతము రండి రారండి...





కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 విభారె న్యూస్..శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు నేడు బుధవారం ఉదయం 10:00 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరుగును. ప్రధానంగా 2500/-కళ్యాణ సంకల్పం 516/-ఈ సేవలో పాల్గొని ప్రసాదం స్వీకరించి శ్రీ సీతా రామ చంద్ర స్వామి కృపకు పాత్రులు కాగలరు. అందరూ ఆహ్వానితులే..!సంప్రదించవలసిన నెం :- అశోక్ కుమారాచార్యులు 9032577369 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్:8896123777.

## నేడు శ్రీ లక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామిల కల్యాణ మహోత్సవం..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 16 విభారె న్యూస్.శ్రీరామనవమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వెంకటాపురం కాలనీ ఎమ్మిగనూరు శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారము నేటి ఉదయం 6 గంటలకు పందిరి 9 గంటలకు శ్రీ శ్రీనివాస కళ్యాణం 10:30 కు తీర్థ ప్రసాదాలు ఇవ్వబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము కళ్యాణంలో పాల్గొని దంపతులు రు. :-516/- చెల్లించాల్సిందిగా తెలియజేయడమైనది ఆలయ కమిటీ, ఆలయ అర్చకులు ఫోన్ నెంబర్ 9052510491..

## ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం..



తుగ్గలి: ఏప్రిల్ 17 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో శాంతి భద్రతల సమస్య తలెత్తుకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా కట్టుదిట్టంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో గ్రామాలలో శాంతి భద్రతలను పరిరక్షించడమే తమ లక్ష్యమని ఎస్సై మల్లికార్జున తెలిపారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు గ్రామాలలో మరింత పటిష్టమైన భద్రత భరోసా కల్పించే దిశగా మంగళవారం మండల పరిధిలోని రామకొండ,ఆర్ఎస్ పెండేకల్,రాంపల్లి,ఎద్దులదొడ్డి,తుగ్గలి గ్రామాలలో తుగ్గలి ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా తమకు నచ్చిన వ్యక్తికి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి వారిలో మరింత ఆత్మస్థైర్యంతో పాటు చైతన్యాన్ని తీసుకురావడం జరుగుతుందని ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు..

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190